

## ఆర్టీసీకి సంక్రాంతికి కాసుల వర్షం

■ సంక్రాంతి నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ ■ ఆరు రోజుల్లో రూ.9.35 కోట్లు వసూలు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 20 జనవరి 2026 | ■ 16 పేజీలు


# 'వన'దారుల్లో.. జన జాతర

■ ప్రారంభమైన ఆదివాసీ జాతర ■ నాగోబాకు జలాభిషేకం ■ దర్శనానికి పోటెత్తిన భక్తులు

■ 260 మంది కొత్తత కోడళ్లకు భేటింగ్ ■ ఉపవాస దీక్ష విరమణ ■ ప్రత్యక్షమైన పాము..

■ ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నాగోబా జాతర

■ నేడు పెర్సపెన్, బాన్‌పెన్ పూజలు ■ కొత్తపుట్టల తయారీకి సిద్ధం..







ఆదివాసీల అతిపెద్ద జాతరకు తెరలేచింది.. అడవి తల్లి పులకరించింది.. వనం జనారణ్యమైంది.. దారులన్నీ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ వైపే సాగాయి.. హస్తిన మడుగు నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలంతో నాగోబాకు అభిషేకంతో జాతర మొదలైంది.. ముందుగా మెస్రం మహిళలు కోనేరులో జలాన్ని కొత్త కుండల్లో ఆలయం వరకు తీసుకొచ్చారు. ఆలయ ఆవరణలోని పుట్ట మట్టితో బౌల దేవతల విగ్రహాలను తయారు చేసి పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నిర్వహించిన మహాపూజకు మెస్రం వంశీయులతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా కేస్లాపూర్ వేదికగా వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు.

ఆరాధ్య దైవాన్ని దర్శించుకునేందుకు ఆరు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా గిరి'జనం' తరలివస్తున్నది.. ఇక్కడి చెట్టు, పుట్టా జనారణ్యాన్నే తలపిస్తున్నది.

కేస్లాపూర్ నుంచి
ప్రభాత సమాచారం
ప్రత్యేక ప్రతినిధి



10

## నేటి నుంచి పులుల గణన

■ ఈ నెల 26వ తేదీ వరకు నిర్వహణ ■ పులుల జాడ, వాటి పాద ముద్రల నమోదు

■ ప్రతీ నాలుగేళ్లకు ఒకసారి గణన ■ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆరు అటవీ డివిజన్లు

■ ఏడు వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించిన అడవులు

దేశ వ్యాప్తంగా పులుల గణనను అటవీశాఖ ఈయేడు అత్యంత అధునాతన పద్ధతిలో చేపడుతోంది. ఇందుకు ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ) నడుంబిగించగా, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సర్వే ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో నేటి నుంచి 26 వరకు పులుల గణన జరుగనుంది. ఇందుకు అధునాతన పద్ధతులైన గ్రౌండ్ ట్రాకింగ్, ఉపగ్రహ, ఏఐలను మిళితం చేయనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జరుగనున్న సర్వేకు కవ్వాల్ టైగర్ జోన్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు.

- ప్రభాతసమాచారం, జన్నారం



## ప్రారంభమైన నిర్మల్ ఉత్సవాలు

■ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

■ నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకే నిర్మల్ ఉత్సవాలు

■ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ■ అలరించిన చిన్నారుల నృత్యాలు ■ ఆకట్టుకుంటున్న స్టాల్స్




## వసంత పంచమి వేడుకలకు ఏర్పాట్లు చేయండి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

■ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

■ ఎమ్మెల్యే రామారావు ■ అధికారులు, అర్చకులతో సమీక్షా

వసంత పంచమి వేడుకలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ జిల్లాలో విద్యా, వైద్యానికి ప్రాధాన్యం ■ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం

■ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ■ సమర్థవంతంగా సంక్షేమ పథకాల అమలు

■ మంత్రులు గడ్డం వివేకానంద, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు



12

## మున్సి 'పోల్'కు కాంగ్రెస్ ఇంచార్జీలు

■ ఆదిలాబాద్ పార్లమెంట్‌కు సుదర్శన్ రెడ్డి

■ మంత్రి జూపల్లి కృష్ణారావుకు పెద్దపల్లి జిల్లా బాధ్యతలు









# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**జిల్లా వ్యాప్తంగా 261 మైనర్ వాహనాలు స్వాధీనం**
**మైనర్ డ్రైవింగ్ చేసిన కుటుంబాలకు కౌన్సిలింగ్**

**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలలోపు పిల్లలు మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికాకుండా జిల్లాలో మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లిదండ్రులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు, యువతకు, మైనర్లకు అవగాహన కార్యక్రమం, కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం నేరమని, చట్టరీత్యా ఇకనుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును తీసుకోవాలని తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 261 మైనర్లు వాహనాలతో పట్టుబడ్డారని, 261 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం వారి తల్లిదండ్రులకు వాహనాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారందరి తల్లిదండ్రులకు ఈరోజు హెడ్ క్వార్టర్స్ నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు నడిపే శక్తి ఉండదని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రిపూట, రోడ్లపై అనవసరంగా తిరగకుండా ఉండాలని గమనించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమై ప్రాణ నష్టం సంభవిస్తుందని, లేదా సరిగ్గా వాహనాలు నడిపే వారికి ప్రమాదం చేసి వారి ప్రాణాలకు, కుటుంబ సభ్యులకు హాని కలిగించే విధంగా చేస్తున్నారని, విషయాన్ని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలు వాహనాలు నడపడానికి ప్రోత్సహించకుండా ఉండాలని కఠినంగా తెలియజేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్సును కలిగి ఉండాలని లైసెన్సు తీసుకునే క్రమంలో రోడ్డు నియమాలను నిబంధనలను నేర్చుకొని లైసెన్స్ ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీఎల్ జీవన్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్, కె ఫణిదర్, ట్రాఫిక్ దేవేందర్, మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్**

**తాండూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది హాజరు రికార్డులను, మందుల నిల్వలు, పరిసరాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మెడిసిన్ లభ్యతపై ఆరా తీశారు. వైద్యులు, వైద్య సిబ్బంది



ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆసుపత్రిలో ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే చికిత్స అందించాలన్నారు. ఆసుపత్రికి సాధారణంగా ఓపీ ఎంతమంది రోగులు వస్తున్నారు, ఎటువంటి వ్యాధులు అధికంగా నమోదవుతున్నాయన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. మందులు ఇచ్చే గది, వార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించి ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం చేస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట వైద్యులు ఝాన్సీ, లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్లు, సిబ్బంది ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని వివరించారు. సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ స్మాల్ ఫాక్స్ గుర్తింపు

**జన్నారం, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని ఇందన్పల్లి అటవీ ప్రాంతంలో ఇండియన్ స్మాల్ ఫాక్స్‌ను గుర్తించామని వన్య ప్రాణి శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్ తెలిపారు. ఆదివారం రాత్రి ఇందన్‌పల్లి చెక్‌పోస్ట్ నుండి ఉట్నూర్ చౌరస్తా మధ్య మార్గంలో ప్రధాన రహదారి పక్కన మూడు ఇండియన్ స్మాల్ ఫాక్స్‌లను గుర్తించి ఆయన ఫొటోలు తీశారు. నక్కల జాతికి చెందిన స్మాల్ ఫాక్స్ అరుదైన మాంసాహార జీవి అని ఆయన వివరించారు.



## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

**మందమర్రి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియా మొదటి జోన్‌కు చెందిన సబ్బని విజయలక్ష్మి (53) సోమవారం ఉదయం తన నివాసంలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మృతి చెందిన విజయలక్ష్మి గత పది ఏళ్లుగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఆమె భర్త సబ్బని శేఖర్ మాజీ సింగరేణి ఉద్యోగి. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడు నెలల క్రితం విజయలక్ష్మికి హైదరాబాద్‌లో పక్షవాతానికి సంబంధించిన బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం తలెత్తిన ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె మానసిక వేదనకు గురయ్యారు. అనారోగ్యం రీత్యా ఆమె తన ఉపాధ్యాయ వృత్తికి కూడా స్వస్తి పలికారు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన ఆమె, సోమవారం తెల్లవారుజామున 4



గంటల సమయంలో బాత్‌రూమ్‌లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. భర్త సబ్బని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఎస్సై రాజశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై తెలిపారు.

## మంత్రి వివేక్‌ను నిలదీసిన భూ నిర్వాసితులు, మహిళలు

**చెన్నూర్, జన్నారం, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్‌ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. ఎవరికి డబ్బులు ఇచ్చారు. వాళ్లని అడగాలని మండిపడ్డారు. చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రికి మహిళలు నిలదీశారు. సంక్షేమ పథకాలు రావడం లేదంటూ మండిపడ్డారు. పట్టణంలో సరైన రోడ్లు, నాళాలు లేవని వివరించారు.



# ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు









## ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం
## మంత్రులు గడ్డం వివేకానంద, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**చెన్నూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ శాఖ సంచాలకులు నిర్మల కాంతి వెస్లీ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అందని రేషన్ కార్డులను అర్హులకు అందించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సోమనపల్లి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టి కొనసాగుతున్నాయని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ద్వారా 20 లక్షల రూపాయలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచడంతో పాటు అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరిస్తూ మరొక ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీ కి 30 కోట్ల రూపాయలు మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.. మహిళల సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పరిధిలోని 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 76 లక్షల 65 వేల 430 రూపాయల చెక్కును అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డు కొత్తగూడెం కాలనీలో 50 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. 8వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బైపాస్ సిసి రోడ్డు నిర్మాణం, 9వ వార్డులో 18 లక్షల 50 వేల రూపాయలతో సిసి రోడ్డు పనులు, 15వ వార్డులో 20 లక్షల రూపాయల ఎస్‌బిఎం నిధులతో నూతన ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర కీలకం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## మొదటి విడత శిక్షణ ప్రారంభం





**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ పరిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ వనరుల కేంద్రం సమావేశ మందిరంలో జిల్లాలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పరిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని, గ్రామాభివృద్ధిలో వారిని బలోపేతం, భాగస్వామ్యం చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు నూతన సర్పంచులకు నేటి నుండి ఫిబ్రవరి 27, 2026 వరకు విడతల జరగనున్న ఈ శిక్షణలో సర్పంచుల అధికారాలు, బాధ్యతలు, విధులపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రణాళికలో బాగంగా పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనలో తీసుకోవాల్సిన చర్యలు, రికార్డులను, ఆడిటింగ్ నిర్వహణ, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేర్చడంలో సర్పంచుల పాత్ర, ఇతర అంశాలపై వివరంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సర్పంచులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన సర్పంచ్‌లు కలెక్టర్ ను శాలువాలతో సన్మానించారు. పంచాయతీ అధికారి రమేష్, డిఆర్డీఓ రవీందర్, డీఎల్పిఓ ఫణిందర్, ఎంపీడీవో రమేష్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు

**ఇచ్చోడ, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలం పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ, నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొని వెళ్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆటో, ఇతర వాహన డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపినా, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణించినా, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.



# ఉపాధి హామీ పనులు ప్రారంభం

**వాంకిడి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలంలోని బంబార గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ బెండరే క్రిష్ణజీ, ఉపసర్పంచ్ జాడి సంతోష్‌తో కలిసి నూతన పనులను ప్రారంభించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు చేతినిండా పని కల్పించడంతో పాటు, గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక బలోపేతానికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి కుటుంబానికి పని కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని, వీటి ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. కూలీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, మేటీలు రాజశేఖర్, సునీల్ మరియు కూలీలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా - ఎన్నికల సామగ్రిని నోడల్ అధికారులు సిద్ధం చేసుకోవాలి





**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లు, సిబ్బంది కేటాయింపు, లాజిస్టిక్స్ అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధులకు గర్భిణీలు, బాలింతలు, దివ్యాంగులు, అలాగే వచ్చే మార్చి నెలాఖరు నాటికి పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరవాల్సిందిగా, అందుకు బ్యాంకు అధికారులు సహకారం అందించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద లాజిస్టిక్స్, మౌలిక వసతుల పర్యవేక్షణకు ఒక్కో లొకేషన్‌కు ఒక "ఇంచార్జ్ ఆఫీసర్"ను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సంబంధిత నోడల్ అధికారులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లు సిద్ధంగా ఉండాలని, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ విద్యాలయాల్లో అడ్మిషన్లు, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డైరెక్టర్ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ -2025 పోటీలను విజయవంతం చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

సీఎం కప్ -2025 పోటీలను ప్రతీ ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత 'ముఖ్యమంత్రి కప్- 2025' నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన సీఎం కప్-2025 పోటీలను అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలలో ప్రతీ ఒక్కరు భాగస్వామలు అయ్యేందుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22, 2026 వరకు, మండల స్థాయిలో జనవరి 28 నుండి 31, 2026 వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7, 2026 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14, 2026 వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26, 2026 వరకు 44 రకాల వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు సంబంధిత https://satg.telangana.gov.in/cmcup/ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన



క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం కప్-2025 సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఎల్దియం ఉత్పల్ కుమార్, ఒలంపిక్ క్రీడా అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



### వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ

# త్వరితగతిన పూర్తి చేయాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**బెజ్జూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ప్రతీ రైతు పట్టా పాస్ బుక్‌కు మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. రైతు పండించిన పత్తి, వడ్లు అమ్ముకోవడానికి వీలుగా ఉంటుంది కావున మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలని అన్నారు. రైతు గుర్తింపు కార్డు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేసుకొని రైతులు ఈరోజు ఉదయం 9 గంటలకు బెజ్జూర్ రైతు వేదిక కి వచ్చి ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వచ్చేటప్పుడు వెంట ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డుకి లింక్ అయి ఉన్న మొబైల్ తీసుకురావాలి. ఆధార్ కార్డుకి మొబైల్ నెంబర్ లింక్ లేకపోతే స్వయంగా పట్టాదారు రైతు వచ్చి ఫోటో దిగాలి.రైతు గుర్తింపు కార్డు చేసుకోని రైతులు కచ్చితంగా ప్రతి ఒక్క రైతు కూడా చేసుకోవాలన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**బెల్లంపల్లి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని 34 వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి మాట్లాడుతూ 34 వార్డులలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రధానంగా మంచినీటి తీవ్రంగా ఉందన్నారు. 34 వార్డులకి గంగా వాటర్ రాక కొన్ని సంవత్సరాలు గడిచినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పడిస్తున్న అడా ప్రాజెక్టు వాటర్ కూడా 15, 20 రోజులకు ఒకసారి వస్తున్నాయనీ తెలిపారు. వెంటనే వాటర్ సమస్యను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని విమర్శించారు. వార్డుల్లోకి చెత్త బండ్లురాక అనేక వార్డులలో చెత్తలు ముప్పుగా పేరుకుపోయిందని తెలిపారు. 18వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కోసం తవ్వి రెండు సంవత్సరాలు పూర్తయిన కూడా ఇప్పటివరకు పట్టించుకోలేదునీ ఆరోపించారు. ఇలా రోడ్లు సరిగా లేకపోవడం వలన అత్యవసర సమయంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనీ తెలిపారు. పట్టణంలో వీధుల్లో కుక్కలు, పందులు, కోతుల బెడద పెరిగిపోయిందన్నారు. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారనీ వాపో



యారు. వెంటనే మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. అంతరం మునిసిపల్ కమిషనర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దూది ప్రకాష్, జిల్లాఎస్సీ మోర్చా కార్యదర్శి నవీన్ పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్, మహేష్, శ్రీనివాస్ షేక్ గౌస్ బాబా, గర్రెపల్లి రాకేష్ బాబు, రామన్న, సత్తన్న, విజయ లక్ష్మి ,బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే
# లక్ష్యంగా పరిపాలన సాగించాలి

**నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పరిపాలన సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లా లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయత వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు -అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్‌లు నిర్ణీత తేదీ, సమయం, స్థలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి.పి.ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## సీఐ రవీందర్ నాయక్

**ముధోల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ముధోల్ సిఐ రవీందర్ నాయక్ అన్నారు. ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో డిఫెన్స్ డ్రైవింగ్ పై సోమవారం సాయంత్రం ముధోల్ పోలిసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచ బిట్ల పెర్సిస్, సర్పంచ్ ఆరిపోద్దిన్, నాయకులు రవికిరణ్ గౌడ్, గ్రామస్తులు , తదితరులు, పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల డార్మెంటరి గది నిర్మాణానికి
# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

పట్టణ కేంద్రంలోని జేకే నగర్ ఆశ్రమ పాఠశాల బాయ్స్ డార్మెంటరి గది నిర్మాణానికి నిర్మల్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల బాయ్స్ డార్మెంటరి గదికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై పాటు పడుతుందన్నారు. కార్యక్రమంలో డిఇ కమలకర్, జెఇ సూర్య, ఆశ్రమ పాఠశాల బాయ్స్ సిబ్బంది, పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్ లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ బాలికల హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి
# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మస్కాపూర్ గ్రామంలో కేజీబీవీ బాలికల హాస్టల్లో అదనపు గదుల నిర్మాణానికి ఖానాపూర్ శాసన సభ్యులు నిర్మల్ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ బాలికల హాస్టల్లో అదనపు గదుల నిర్మాణానికి రూ.55 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దోనికేని లక్ష్మి, ఉప సర్పంచ్ వెంకటేష్, స్కూల్ ఎస్వో, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వడ్డీ లేని రుణాల పంపిణీ
# ప్రక్రియ పూర్తిచేయాలి

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన వడ్డీ లేని రుణాల పథకంలో పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఉపముఖ్య మంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ ముఖ్య కార్యనిర్వ హణ అధికారి దివ్యదేవరాజన్, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవితో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇంది రమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులై న స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిర మ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించి పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావులతో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలను పకడ్బందీగా అందజేస్తామని తెలి పారు. సమావేశంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, మున్సిపల్ కమిషనర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ హరితకు అదనపు కలెక్టర్, అధికారులు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల
# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణలు చెక్కులను సోమవారం ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు ప్రభుత్వం రూ.13,22,827 వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం పని చేస్తుందని, ఇప్పటికే ఉచిత బస్, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, పెట్రోల్ బంకులు కేటాయిస్తుందన్నారు. అధికారులు, మహిళ శక్తి వివోలు, మహిళ శక్తి లీడర్‌లు, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలను పాటించండి
# ప్రాణ నష్టాన్ని తగ్గించండి

- ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించాలి
- అరైవ్ అలైవ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం
- రూరల్ మండలం బుర్కి గ్రామంలో దుప్పట్ల పంపిణీ
- త్వరలోనే యువతకు జాబ్ మేళా ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్'లో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రమాదాలలో మరణాలను తగ్గించడానికి, మారుమూల ఆదివాసి గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం బుర్కి గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ, డిఎస్పీలక ఆదివాసీలు డప్పు వాయిద్యాల నడుమ, సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. స్థానిక హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవేర్నెస్, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించి వాహనాలను నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలు సంభవించే ఆస్కారాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాలు, గంజాయి, గుడుంబా వ్యసనాల బారిన పడకుండా, చదువుపై దృష్టి సారించి ఉన్నత చదువులను అభ్యసించి, తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. బాబాలను, ఫకీర్లను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించి వైద్య సహాయం పొందాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలలో ఉద్యోగం వచ్చే విధంగా త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పి జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, వి విష్ణువర్ధన్, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, సర్పంచు మెస్రం నగేష్, గ్రామ పటేల్ టేకం సోనేరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాల నెపంతో
# దాడులు చేస్తే కేసులు

**జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష**

**జన్నారం, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
రామగుండం సీపీ ఆదేశాల ప్రకారం డీసీపీ సూచనల మేరకు ఏసీపీ ఆధ్వర్యంలో సిఐ రమణమూర్తి ఎస్సై అనూష సమక్షంలో రామగుండం కళాబృందం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రాలు చేతబడి బాణామతి మూఢనమ్మకమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.జన్నారం మండల పరిధిలోని దర్మారం గ్రామంలో సోమవారం జన్నారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కళా బృందం, భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో మూఢనమ్మకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన సైన్స్ యుగంలో మూఢనమ్మకాల నమ్మడం దురదృష్టకరమని కొంత మంది మంత్రాల నెపంతో అమాయకులను ఆసరాగా చేసుకుని పబ్బం గడుపు కొంటున్నారని. ఈ సందర్భంగా నరేష్ ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. నోట్లో మంటలు లేపడం, పచ్చి వేపాకులపై నీళ్లతో మంటలు లేపడం, ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం, ఇసుకలో నుండి నానాలు తీయడం, నీటితో మంటలు సృష్టించడం లాంటి ప్రదర్శనలు నిర్వహించి వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపసర్పంచ్, ఏఎస్సై పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**38 ఫిర్యాదుల స్వీకరణ**



**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వద్దకు జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ఈ సందర్భంగా 38 ఫిర్యాదులు రాగా వాటిపై స్పందించిన జిల్లా ఎస్పీ నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రజలు నేరుగా అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఉన్న, జిల్లా ఎస్పీకి నేరుగా తెలియజేయాలంటే 8712 659973 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా మెసేజ్ రూపంలో తెలియజేయవచ్చును. ప్రజా ఫిర్యాదుల విభాగంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



**వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను**
# త్వరితగతిన పూర్తి చేయాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నదని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక--ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని అర్హులైన వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ పాల్గొన్నారు.

# హింసను ప్రేరేపించేలా సీఎం వ్యాఖ్యలు



**మాజీమంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి స్థాయిని తగ్గించేలా వ్యాఖ్యలు చేస్తుండడం, బీఆర్ఎస్ పార్టీ గద్దెలను కూల్చమంటూ పిలుపునివ్వడం సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీమంత్రి జోగురామన్న అన్నారు. స్థానిక బీఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడో స్పష్టత ఇవ్వాల్సిన అవసరముందన్న ఆయన.. హింసను ప్రేరేపించేలా రౌడీ షీటర్ కంటే అధ్వానంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. హింసాత్మక ఘటనలు ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడంతో అమాయక కార్యకర్తలు బలయ్యే అవకాశం లేదా అని ప్రశ్నించారు. బీఆరచవతీతీచస్ పార్టీ.. ప్రజల గుండెల్లో నుండి పుట్టుకొచ్చిన పార్టీ అని, పార్టీని చెరిపేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న వ్యతిరేకతతో ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహల్లాద్, గంద్రత్ రమేష్, జగదీష్ యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కరించాలి బీజేపీ నేతల నిరసన



**లక్షెట్టిపేట, జనవరి 19 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గాంధీ చౌక్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మున్సిపాలిటీ కమిషనర్ కి లక్షెట్టిపేట బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పైప్ లైన్‌లు పగిలి డ్రైన్ వాటర్ పైపుల్లోకి చేరి ఇళ్లలోకి వస్తుందని, వాటిని తాగునీటిగా వాడడంతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటీలో చెత్త సేకరణ సరిగ్గా చేయకపోవడం, మురుగు నీటితో దోమలు వృద్ధి చెంది ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నారన్నారు. మున్సిపాలిటీలో అత్యధిక పన్నులు వసూలు చేస్తున్నారు, కానీ అందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

సోమవారం, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా, మహిళా సంఘాలకు మంజూరైన 2 కోట్ల 72 లక్షల 16 వేల 714 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బైంసా మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 92 లక్షల 62 వేల 329 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్‌లు కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, అధికారులు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 13 లక్షల 22 వేల 827 రూపాయల విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.







## నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**బెజ్జూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీ పనులు సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు పెంచేందుకు నర్సరీ ఏర్పాటు చేసి అన్ని రకాల మొక్కలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వైకుంఠం, ఫిల్డ్ అసిస్టెంట్ దుర్గం రవి, బక్కయ్య,రోషన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలి

**కుభీర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని 42గ్రామ పంచాయతీలో ఉన్న రైతులు తప్పనిసరిగా పార్మర్ ఐడి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్నారు. సోమవారం మండలంలోని జుమడా గ్రామ పంచాయతీ లో రైతులకు అవగహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో ఉన్న రైతులు తప్పనిసరిగా మీ వద్ద ఉన్న వ్యవసాయ విస్తీరణ అధికారి వద్ద లేదంటే మీసేవ కేంద్రలో పార్మర్ ఐడిని నమోదు చేసుకోవాలని సూచించారు. లేదంటే ప్రభుత్వం అందించే కిసాన్ సమ్మృద్ధి నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. దింతో గ్రామమలో ఉన్న రైతులు తప్పనిసరిగా వారం రోజుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అగ్గు మారుతి వ్యవసాయ విస్తీర్ణ అధికారి చరణ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# 3 తులాల బంగారు గొలుసు చోరీ

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దుండగులు ఓ మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని గుండి రోడ్‌లో పిప్పిరి అంజలీ, భూషయ్య దంపతులు నివసిస్తున్నారు. సోమవారం ఉదయం ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంపై హెల్మెట్, మంకీ క్యాప్ ధరించి అంజలి ఇంటికి వచ్చి ఆమెని పిలిచారు. ఇంటి బయట తమ ద్విచక్రవాహనం నిలుపుతామని చెప్పడంతో ఆమె బయటకు వచ్చింది. వెంటనే ఓ వ్యక్తి బైక్ దిగి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసుని లాక్కొని పారిపోయారు. మహిళ అరుపులు విన్న స్థానికులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించినా ఫలితం శూన్యం. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. అనంతరం ఘటనా స్థలిని పరిశీలించారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**ఐటిడిఎ ఉపసంచాలకులు జాదవ్ అంబాజీ**

**ఉట్నూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**



ప్రజావాణికార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు జాదవ్ అంబాజీ అన్నారు. సోమవారం ఐ టి డి ఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పలువురు ఆదివాసీలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బీంపూర్ మండలానికి చెందిన శ్రీకాంత్ తనకు డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలానికి చెందిన జంగు భాయ్ తాను బి . ఎస్ సి. నర్సింగ్ కోర్సు చేస్తున్నానని, స్టడీ మెటీరియల్ కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొందరు గిరిజన రైతులు అటవీ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వీరశైవ లింగాయత్ సమాజాభివృద్ధికి కృషి

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మహాత్మా బసవేశ్వర్ ఆశయాల స్ఫూర్తితో వీరశైవ లింగాయత్ సంఘ ఐక్యతకు సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు శంకర్ పటేల్ అన్నారు. సోమవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షునిగా శంకర్ పటేల్, ప్రధాన కార్యదర్శి గణేష్, గౌరవ అధ్యక్షులుగా గంగాధర్, యూత్ అధ్యక్షులుగా సాయినాథ్ పటేల్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నిర్మల్ జిల్లాలో సంఘం బలోపేతంతో పాటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.



## బోథ్ నూతన ఎస్‌హెచ్ఓగా పురుషోత్తం

**బోథ్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

సాధారణ బదిలీల్లో భాగంగా సోమవారం బోథ్ ఎస్సైగా విష్ణువర్ధన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. ఇచ్చోడ ఎస్సైగా విధులు నిర్వర్తించి ప్రస్తుతం బోథ్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు.

## సదర్‌మాట్ ప్రాజెక్టుకు నాగదేవత పేరుపెట్టాలి



**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం పొన్కల్ గ్రామంలో ఇటీవల ప్రారంభించిన సదర్ మట్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ప్రతిపాదించిన నర్సారెడ్డి పేరు మార్చి నాగదేవత పేరు పెట్టాలని గ్రామ జేఏసీ రైతులు నిరసన తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం చేరుకున్న రైతులు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అక్కడి రైతుల ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నాగదేవత పేరు మార్చాలని రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించారు ఈ జేఏసీ రైతులు ఉన్నారు.

## ఎబిజేపీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్ గౌడ్

**జైపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**



అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన జర్నలిస్ట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియమితులయ్యారు. జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, మీడియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ చైర్మన్ ఈసంపెల్లి వేణు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొడక్షన్స్ ఫోర్స్ రాష్ట్ర చైర్మన్ చుంచు కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.


# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి



**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకం కింద పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులు కాని అర్హులైన వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి రద్దీ ఏర్పడకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ‘పెద్ది’ సినిమాపైనే ఫ్యాన్స్ ఆశలు.



బుచ్చి బాబు డైరెక్షన్ లో రాం చరణ్ లీడ్ రోల్ లో వస్తున్న పెద్ది సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ షాట్ తోనే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇక రెహమాన్ సంగీత సారథ్యంలో చికిరి పాటతోనే మూవీపై మరింత బజ్ పెరిగింది. చరణ్, జాన్వి జోడీ కూడా సినిమాకు హైలెట్ అయ్యేలా ఉంది. పెద్ది సినిమాలో చరణ్ మాస్ లుక్స్ మెగా ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. ఐతే ఇప్పటికే పెద్ది సినిమా మార్చి 27న రిలీజ్ లాక్ చేసుకుంది.పాన్ ఇండియా లెవెల్ లో పెద్ది సంచలనంగా మారబోతుందనే హింట్స్ ఇప్పటికే ఆ సినిమా ప్రమోషన కంటెంట్ తో వచ్చేశాయి. ఐతే పెద్ది రిలీజ్ కు 10 రోజుల ముందు భారీ సినిమాలు రెండు రిలీజ్ అవుతున్నాయి. అందులో ఆల్రెడీ సెన్సేషనల్ హిట్ అయిన దురంధర్ సీక్వెల్ ఒకటి ఉండగా కె.జి.ఎఫ్ స్టార్ యష్ చేస్తున్న టాక్సిక్ సినిమా కూడా ఉందిరణ్ వీర్ సింగ్ లీడ్ రోల్ లో నటించిన దురంధర్ సినిమా పార్ట్ 2 మార్చి 17న లాక్ చేశారు. ఈ సీక్వెల్ మీద బీ టౌన్ ఆడియన్స్ లో భారీ హైప్ ఉంది. దురంధర్ బ్లాక్ బస్టర్ కాబట్టి పార్ట్ 2 మీద కూడా నెక్స్ట్ లెవెల్ అంచనాలు ఉన్నాయి. ఇక యష్ టాక్సిక్ కూడా జస్ట్ టీజర్ తోనే బ్లాస్ట్ అనిపించారు. గీతూ మోహన్ దాస్ ఈ సినిమాను ఎంత డ్యాషింగ్ గా తీస్తున్నారు అన్నది ఆ టీజర్ తోనే అర్థమైంది.ఐతే ఈ రెండు సినిమాలు పెద్ది రిలీజ్ కు వారం ముందే రావడం తో ఈ రెండిటిలో ఏ సినిమా అంచనాలను అందుకున్నా నెక్స్ట్ వీక్ వస్తున్న పెద్ది మీద ఎఫెక్ట్ చూపించే ఛాన్స్ ఉంది. అందుకే బుచ్చి బాబు పెద్ది విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ప్లానింగ్ చేస్తున్నాడు. పెద్ది సినిమాలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో నటించడం వల్ల సినిమాకు స్పెషల్ క్రేజ్ ఏర్పడింది.పెద్ది తో పాటు నాని ది ప్యారడైజ్ సినిమా కూడా మార్చి 26న రిలీజ్ అనుకున్నారు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ముందు మార్చి రిలీజ్ అనుకున్నా ఇప్పుడు సమ్మర్ కి షిఫ్ట్ చేసినట్టు తెలుస్తుంది. మరి పెద్ది సోలోగానే వస్తున్నా ముందు రిలీజ్ ప్లాన్ చేసిన యష్ టాక్సిక్, దురంధర్ 2 సినిమాలతో ఎలాంటి ఫైట్ అందిస్తుందో చూడాలి.RRR తర్వాత రామ్ చరణ్ చేసిన ఆచార్య, గేమ్ ఛేంజర్ రెండు సినిమాలు నిరాశపరిచాయి. అందుకే ఈసారి చరణ్ పెద్దితో బ్లాక్ బస్టర్ టార్గెట్ పెట్టుకున్నాడు. సినిమా ఎక్కడ కూడా ఆడియన్స్ ని డిజప్పాయింట్ చేయకుండా ఉండేలా బుచ్చి బాబు పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడని తెలుస్తుంది.

# సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన 'రాజు'.



నవీన్ పొలిశెట్టి లీడ్ రోల్ లో అతని డైలాగ్స్, స్క్రీన్ ప్లే లోనే వచ్చిన సినిమా అనగనగా ఒక రాజు. సంక్రాంతి సినిమాల పండగలో తను కూడా జాయిన్ అయ్యి ప్రేక్షకులకు ఒక మంచి ఆహ్లాదకరమైన ఎంటర్టైనింగ్ సినిమా ఇచ్చాడు నవీన్ పొలిశెట్టి. పేరుకి మారి అని డైరెక్టర్ ని పెట్టినా సరే ఈ సినిమా విషయంలో అన్నీ తానై నడిపించాడు నవీన్ పొలిశెట్టి. అందుకే ఈ సినిమా సక్సెస్ విషయంలో ఎక్కువ క్రెడిట్ ఆయనకే దక్కుతుంది.ఐతే సితార ఎంటర్టైన్ మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మించిన అనగనగా ఒక రాజు సినిమాలో నవీన్ పొలిశెట్టి సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించిన ఈ సినిమాలో భీమవరం బాల్మా సాంగ్ రిలీజ్ ముందే బాగా ఎక్కేసింది. రాజు గారి పెళ్లిరో సాంగ్ కూడా ప్రేక్షకులను అలరించింది. ఐతే సితార బ్యానర్ లో స్పెషల్ ఐటెం సాంగ్స్ కి మంచి క్రేజ్ ఉంటుంది. మాస్ ఆడియన్స్ ని మెప్పించేలా ఈ సాంగ్స్ ఉంటాయి.గుంటూరు కారం లో కుర్చీ మడతపెట్టి సాంగ్ రాగా.. సితార నుంచి వచ్చిన మ్యాడ్, మ్యాడ్ 2 లో కూడా స్పెషల్ సాంగ్స్ ఆకట్టుకున్నాయి. కానీ సంక్రాంతికి వచ్చిన అనగనగా ఒక రాజు సినిమాలో ఆంధ్రా టు తెలంగాణ సాంగ్ మాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. అనగనగా ఒక రాజు సినిమా ప్రేక్షకులను సూపర్ ఎంటర్టైన్ చేసినా ఈ సాంగ్ విషయంలో మాత్రం కాస్త నిరుత్సాహ పరిచింది. సినిమాలోనే కాదు ఈ సాంగ్ యూట్యూబ్ లో కూడా ఆడియన్స్ పెద్దగా పట్టించుకోలేదు.మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించిన ఆంధ్రా టు తెలంగాణ సాంగ్ ని శాన్వీ మేఘన గ్లామర్ షో తో అలరించే ప్రయత్నం చేసింది. ఐతే మామూలుగా అయితే స్పెషల్ ఐటెం సాంగ్స్ ఏవైనా మాస్ ఆడియన్స్ కి వెంటనే ఎక్కేస్తాయి. ఆ వైబ్ తోనే ఎక్కడ విన్నా ఆ సాంగ్ వినిపిస్తుంది. కానీ అనగనగా ఒక రాజు సినిమాలో ఈ సాంగ్ మాత్రం అంత ఇంపాక్ట్ చూపించలేదు. సినిమా విషయంలో సాటిస్ఫై అయిన ఆడియన్స్ ఐటెం సాంగ్ ని మాత్రం ఎంజాయ్ చేయలేకపోయారు.ఇక సంక్రాంతి రేసులో వచ్చిన ఐదు సినిమాల్లో నవీన్ పొలిశెట్టి తన సత్తా చాటాడు. ఏదైతే ఆడియన్స్ తన మీద పెట్టుకున్న ఎక్స్ పెక్టేషన్స్ ని రీచ్ అయ్యే అవుట్ తో వచ్చి సక్సెస్ అందుకున్నాడు. ఈ సంక్రాంతికి వచ్చిన సినిమాల్లో అన్నీ కూడా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలనే కాన్సెప్ట్ తోనే వచ్చాయి. అందుకే సినిమాలు కూడా మాక్సిమం మెప్పించాయి.

# ‘కల్కి2’ సన్నాహాలు



కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజాసాబ్'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. దీని తర్వాత ఆయన నుంచి 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు తెరపైకి రానున్నాయి. ఈ రెండూ ఇప్పుడు చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. త్వరలో ఈ జాబితాలోకి 'కల్కి 2' చేరనుంది. విజయవంతమైన 'కల్కి 2898ఏడీ'కి కొనసాగింపుగా నాగ్ అశ్విన్ తెరకెక్కించనున్న చిత్రమిది. వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సీక్వెల్ ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు సమాచారం. ప్రభాస్ మార్చి తర్వాత సెట్‌లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లుగా ఇప్పటికే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. మహాభారత నేపథ్యంతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా ఇది. ప్రభాస్ దీంట్లో భైరవగా, కర్ణగా రెండు పాత్రల్లో అలరించనున్నారు.

# స్పెషల్ సాంగుకు సై..



వరుస సినిమాలతోనే కాదు.. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ఎప్పుడూ దగ్గరగా ఉంటారు నటి రష్మిక తాజాగా ఆమె ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. తనపై వచ్చిన రూమర్స్, తన సినిమాల గురించి పలు విషయాలను పంచుకున్నారు."నేను 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పని చేస్తున్నాను. ఎలాంటి భాషాపరమైన హద్దులు లేకుండా భిన్నమైన చిత్రాలను ఎంచుకుంటూ అలరిస్తున్నాను. ఇకపై కూడా అలానే ఉంటాను. అన్నిరకాల చిత్రాల్లో నటించాలని ఉంది. నేను హీరోయిన్‌ని. ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే నా పని. అందరికీ నచ్చే చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటా. అందుకే కమర్షియల్ లవ్ స్టోరీ, స్త్రీ ప్రాధాన్యం ఉన్న చిత్రాలు.. ఇలా అన్నీ అంగీకరిస్తాను. కొందరికి ప్రేమ కథలు ఇష్టం.. మరికొందరికి కమర్షియల్ చిత్రాలంటే ఇష్టం. వాళ్లందరి కోసమే వైవిధ్యమైన కథలను ఓకే చేస్తుంటాను వ్యూస్‌తో డబ్బులు సంపాదించడం కోసం నెగెటివిటీ సృష్టించి కొందరు మనపై ఏదేదో రాస్తారు. వాళ్లకు నిజంగానే నాపై కోపం ఉండొచ్చు.. దానికి ఇంకాస్త యాడ్ చేసి రాస్తుంటారు. నిజాయతీగా చెప్పాలంటే అలాంటి వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. పోనీలే.. వాళ్లను కూడా బతకనీ అని వదిలేస్తా. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ కామన్. అందుకే అందరి పైనా వార్తలు వస్తూనే ఉంటాయి. ఏదోఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుంది అని అనుకుంటా. కానీ, ఇప్పటివరకూ ఎవరూ మారలేదు. ఒకప్పుడు రూమర్స్ విని ఎంతో బాధ పడేదాన్ని, ఇప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నా. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదోఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నా" అని రష్మిక అన్నారు.ఇక తన గురించి వచ్చే రూమర్స్‌లో ఒక దానిపై రష్మిక స్పష్టతనిచ్చారు. "ఇండస్ట్రీలో ఎక్కువ పారితోషికం తీసుకునే నటిని నేనే అని అందరూ అనుకుంటారు. అది అపోహ మాత్రమే. నేనేం హీరోని కాదు, ఎక్కువ తీసుకోవడానికి. అది నిజం అయితే బాగుండు అని నేనూ ఎదురుచూస్తున్నా. నేను ప్రత్యేక పాటల్లోనూ నటించడానికి సిద్ధంగా ఉన్నా. కాకపోతే ఆ చిత్రంలో నేనే హీరోయిన్ అయిఉండాలి. లేదంటే ఇండస్ట్రీలో ముగ్గురు దర్శకులు ఉన్నారు. వాళ్లు అడిగితే కచ్చితంగా లీడ్ రోల్ కాకపోయినా వాళ్ల సినిమాల్లో స్పెషల్ సాంగ్ చేస్తా" అని చెప్పారు. ఆ దర్శకులు ఎవరో మాత్రం ఆమె చెప్పలేదు.

# ‘కొరియన్ కనకరాజు’గా వరుణ్ తేజ్



మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన యంగ్ బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. ఐతే, నేడు వరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు మేకర్స్. 'కొరియన్ కనకరాజు' పేరుతో ఈ సినిమా రూపొందుతున్నట్లు అధికారికంగా మేకర్స్ తెలియజేశారు.అన్నట్టు ఈ సినిమాలో వరుణ్ తేజ్ కనకరాజు పాత్రలో కనిపించబోతున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో వరుణ్ తేజ్ 'నేను తిరిగొచ్చేశా' అంటూ కొరియన్ భాషలో చెప్పడం ఆకట్టుకుంది. ఇంతకీ, ఈ సినిమాకి కొరియన్ భాషకు ఏమిటి సంబంధం అనేది ? సినిమాలో చాలా ఆసక్తిగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. మరి ఈ సినిమా ఏ రేంజ్ విజయాన్ని సాధిస్తోందో చూడాలి.






# నాగోబా సన్నిధిలో భక్తజన సందడి

- ప్రారంభమైన ఆదివాసీ జాతర
- దర్శనానికి పోటెత్తిన భక్తులు
- 260 మంది కొత్తత కోడళ్లకు భేటింగ్
- ఉపవాస దీక్ష విరమణ ■ ప్రత్యక్షమైన పాము..
- ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నాగోబా జాతర
- నేడు పెర్సపెన్, బాన్‌పెన్ పూజలు
- కొత్తపుట్టల తయారీకి సిద్ధమైన మేస్రంవంశీయులు



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆడవి బిడ్డల సంస్కృతి, సంప్రదాయలు ఆచార వ్యవహారాల పండుగ నాగోబా జాతర ప్రారంభం అయింది. నాగోబాను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. నాగోబా క్షేత్రమంతా భక్తుల సందడి తో కిటకిట లాడుతుంది. అడవి బిడ్డల సంస్కృతి సంప్రదాయాం ఉట్టి పడుతుంది. సోమవారం అన్ని దారులు కేస్లాపూర్ వైపే మల్లాయి. జాతరకు వచ్చే భక్తుల కోసం ఐటిడిఎ భారీ ఏర్పాట్లు చేసింది. ఆదివారం అర్థ రాత్రి కేస్లాపూర్‌లోని నాగోబా దేవాలయంలో అట్టహాసంగా సంప్రదాయ పూజలు జరిగాయి. గంగాజలంతో వచ్చి మర్రిచెట్టు నీడన సేదతీరిన ఆదివాసులు నాగదేవతకు గంగాజలంతో అభిషేకించి మహాకతువును ప్రారంభించారు. నాగోబా జాతర మెస్రం వంశీయుల జీవన విధానంతో ముడిపడి ఉంది. అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలకు నాగోబా తలమానికంగా నిలిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉండే మెస్రం వంశీయులు నాగోబాను దర్శించుకోవడం వారి సంస్కృతి నుంచి పుట్టిన ఆనవాయితీ. పుష్యమాసం అమావాస్య రోజున ప్రారంభం అయ్యే నాగోబా జాతర ఆరు రోజుల పాటు కోనసాగుతుంది. నాగోబా ఆలయ ప్రాంగణంలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడ్డాయి. వివిధ ప్రాంతాల నుంచి ఎడ్ల బండ్లపై ఆదివాసులు కేస్లాపూర్ చేరుకుంటున్నారు. మట్టికుండలతో తెచ్చిన గంగాజలంతో అర్ధ రాత్రి తుడంమోతలు, సన్నాయి వాయి ద్యాల నడుమ నాగోబాను అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సంస్కృతికి అద్దం పట్టేలా పూజలు..!**

ప్రపంచంలోనే ఆదివాసీ జాతరల్లో కేస్లాపూర్ జాతర ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లపూర్‌లోని నాగోబా జాతర.నాగోబా మహాపూజల కోసం గోదావరి నది నుండి పవిత్ర జలం తీసుకవచ్చి వడమర్ర (మర్రిచెట్టు) వద్ద ఉంచిన విషయం తెలిసిందే. ముందు మెస్రం వంశీయులు వారి వంశ దేవతలు ఉన్న కేస్లాపూర్ గ్రామంలోని మురాడి దేవుడు వద్దకు వెళ్లి సంప్రదాయ పూజలు చేశారు. అక్కడి నుండి నాగోబా విగ్రహంతో, పూజ సామాగ్రి, దీపాలు, కలశాలతో తీసుకుని మర్రిచెట్టు వద్దకు వచ్చారు. మర్రిచెట్టు వద్ద గూడారాలలో బస చేసిన మెస్రం వంశీయులు పవిత్ర గంగాజలం మరియు ఘూరి దేవతను తీసుకుని సంప్రదాయ వాయిద్యాలు, డోలు, తుడుం, కాళీకోమ్, పిప్రి, కిక్రిలు వాయిస్తూ నాగోబా ఆలయానికి చేరుకున్నారు. ఆలయం ముందు ఉన్న మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి ఆలయాన్ని సందర్శించారు. నాగోబా దేవత దర్శనం అనంతరం సంప్రదాయ పూజలు ప్రారంభించారు.

**కితల వారిగా కుండల పంపిణి...**

ఆలయ ప్రాంగణంలో సిరికొండ నుండి తీసుకవచ్చిన కొత్త కుండలకు పూజలు చేశారు. మెస్రం వంశీయులు 22 కితలు (వర్గాలు) వారీగా కొత్త కుండలను ఇవ్వగా... మెస్రం వంశంలోని మహిళలు, ఆడపడుచులు మెస్రం పెద్దల ఆశీర్వాదం తీసుకుని కుండులను అందుకున్నారు. మెస్రం వంశంలోని ఆడపడుచులకు ఆ కుండలను వంశ పెద్దలు అందించారు. అక్కడి నుండి మర్రిచెట్టు వద్ద ఉన్న పవిత్ర బావి(కోనేరు) నుండి వంశ అల్లుల్లు ఆ కొండలలో నీరు నింపగ ఆడపడుచులు కుండలను నెత్తిపై పెట్టుకొని నాగోబా టెంపుల్ ఆవరణలోకి చేరుకున్నారు. ప్రధాన్ కితకు చెందిన ప్రధాన్‌లు సంప్రదాయ వాయిద్యాలైన డోలు, పిప్రి, కాళీకోమ్‌లు వాయించగా ఆలయం పక్కనే గత పాత మట్టి పుట్టలను అల్లుళ్లు తవ్వారు. ఆ మట్టితో ఆడపడుచులు ఉండలతో నూతన పుట్టను తయారు చేశారు. ఉండలతో ఏడు వరుసలతో కూడిన బౌల దేవతతో పాటుగా సతీ దేవతలను ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయలకు అడ్డం పట్టేలా సంప్రదాయ పూజలు చేశారు.

**మహా పూజలు...**

రోజుల వారీగా పూజలు ముగించిన మెస్రం వంశీయులు పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం రాత్రి గోదావరి నుండి తెచ్చిన పవిత్ర గంగాజలంతో టెంపూల్ ఆవరణంత శుద్ధి చేసి నాగోబాకు జలాభిషేకం చేసి మహాపూజలు చేశారు. మహాపూజల అనంతరం నాగోబా ఆలయ అవరణలో మెస్రం వంశీయులు, అధికారులు, భక్తులతో కలసి పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. అర్థరాత్రి దాటిన తరువాత మెస్రం వంశంలో కొత్తగా పెళ్లయిన వారు, ఇప్పటి వరకు నాగోబాను దర్శించుకోని మెస్రం కోడళ్లు తెల్లటి దుస్తులు ధరించి భేటింగ్(పరిచయం)లో పాల్గొన్నారు. ముందుగా భేటింగ్‌కు వచ్చిన కోడళ్లకు మెస్రం వంశం మహిళల సహకారంతో నాగోబా ఆలయం, సతి దేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించి దేవతలను చూపించారు. అనంతరం ఆలయంలో వరసలో కూర్చుని మెస్రం వంశ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ భేటింగ్ కార్యక్రమంతో వారు పూర్తిగా మెస్రం వంశంలో చేరినట్లుగా భావిస్తారు.
















# భక్త కోటికి అంకితం..






- మేడారం వనదేవతల పునర్నిర్మాణ ప్రాంగణం ప్రారంభం
- 6.30కి పైలాన్ ఆవిష్కరించిన సీఎం
- కుటుంబ సమేతంగా తల్లుల దర్శనం..
- మనవడితో కలిసి ఎత్తుబెల్లం సమర్పించిన రేవంత్ రెడ్డి
- తల్లులకు మొక్కులు చెల్లించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

మేడారం మహా జాతరలో ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా అత్యద్భుతంగా పునర్నిర్మాణం చేసిన సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున భక్తులకు అంకితం చేశారు. వన దేవతల గద్దెలను సహచర మంత్రులతో కలిసి ప్రారంభించారు. ఈ మహా జాతర ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. సీఎం కుటుంబం మొక్కులు చెల్లించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. మనవడు రేయాన్ష్ తో కలిసి తులాభారం వేసుకుని సమ్మక్క-సారలమ్మకు 68కిలోల ఎత్తు బంగారం సమర్పించారు.

**మేడారంలోనే బస..**

ఆదివారం మేడారంలో కేబినెట్ సమావేశంలో నిర్వహించిన సీఎం రాత్రి అక్కడే బస చేశారు. సోమవారం తెల్లవారుజామున మంత్రులతో కలిసి ఉదయం పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మ ప్రాంగణాన్ని ప్రారంభించారు. తొలుత అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం సీఎం కుటుంబ సమేతంగా తల్లులను తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం మహిళలకు దర్శన సౌకర్యం కల్పించారు.

**251 కోట్లతో పనులు**

తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరను ఘనంగా నిర్వహించడానికి, శాశ్వత అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించింది. వీటితో గద్దెల విస్తరణ, రాతి కట్టడాలు, రోడ్లు, జంపన్న వాగు సుందరీకరణ వంటి పనులు చేపట్టారు.



చారిత్రక కట్టడాల తరహాలో వనంలో అద్భుత కట్టడం ఆవిష్కృతమైంది. సమ్మక్క-సారలమ్మ మహాజాతర నిర్మాణ పనులు చరిత్రలోనే ఓ మైలు రాయిగా నిలిచిపోయేలా సర్కార్ చేపట్టింది. రాతిశిలలతో అభివృద్ధి పనులకు ప్రాణం పోయగా, 4 వేల టన్నుల గ్రానైట్‌పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసేలా 7 వేల చిత్రాలను హృద్యంగా చిత్రీకరించారు. సెప్టెంబర్ 23న సీఎం ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా 3 నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేశారు. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను కళ్లకు కట్టినట్టుగా నిర్మాణాలు చేపట్టారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీటవేస్తూ చరిత్రను కళ్లకు కట్టే విధంగా వందల ఏళ్లు చెక్కు చెదరకుండా పనులు పూర్తి చేశారు. ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం అద్దారు.

**46 పిల్లర్లతో**

సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకార నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం, వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలు చెక్కారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు అబ్బురపరుస్తున్నాయి. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల చిత్రాలు చెక్కారు.








# నేటి నుంచి పులుల గణన

- ఈ నెల 26వ తేదీ వరకు నిర్వహణ
- పులుల జాడ, వాటి పాద ముద్రల నమోదు
- ఉమ్మడి జిల్లా పరిధిలో ఆరు అటవీ డివిజన్లు
- 7వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించిన అడవులు

**జన్నారం, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

దేశ వ్యాప్తంగా పులుల గణనను అటవీశాఖ అత్యంత అధునాతన పద్ధతిలో చేపడుతోంది. ఇందుకు ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ)-2026 దేశం నడుం భిగించగా, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సర్వే ప్రారంభ మైంది. ఇక తెలంగాణలో ఈ నెల 19వ తేదీ నుంచి 26 వరకు పులుల గణన జరుగనుంది. ఇందుకు అధు నాతన పద్ధతులైన గ్రౌండ్ ట్రాకింగ్, ఉపగ్రహ సాంకే తికత, ఏఐలను మిళితం చేయనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా జరుగనున్న సర్వేకు కవ్వాల్ టైగర్ జోన్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల డీఎఫ్‌వోల పర్యవేక్షణలో పులుల గణన చేపడుతుండగా, వలంటీర్లు, ప్రజలు, అటవీ సిబ్బందితో కలిసి ఏడు రోజుల పాటు ట్రాన్సెక్ట్ వాక్‌లు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అడవుల్లో నడక నిర్వహిస్తూ పులుల జాడలు, పాద ముద్రలు, మల విసర్జన చిహ్నాలు, నివాస నాణ్యత, తదితర వివరాలను సేకరిస్తారు. అలాగే అడవుల్లో అట వీశాఖ అమర్చిన కెమెరా ట్రాప్‌లను పరిశీలించడం ద్వారా పులుల సంఖ్యను అంచనా వేస్తారు. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఈ నెల 20న నడక ప్రారంభించి 22వ తేదీ వరకు ఆయా బృందాలు జంతువుల ఆనవాళ్లను గుర్తిస్తాయి. ఈ సమయంలో శాఖాహార జంతువుల గణన చేపట్టనుండగా, ప్రతి రోజూ ఉదయం 6.30 నుంచి 8.30 గంటలు, తిరిగి మధ్యాహ్నం 3.30 నుంచి 5 గంటల వరకు గణన చేపడతారు. అలాగే 23 నుంచి 25వ తేదీ వరకు మాంసాహార జంతువుల గణన చేపడతారు. వీటిలో భాగంగా పులులు, చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి దున్నలతోపాటు అడవి కు క్కలు, అడవి పిల్లుల కుటుంబాలను లెక్కించనున్నారు. మాంసాహార జంతువుల గణనలో భాగంగా రోజుకు 5కిలోమీటర్ల చొప్పున నడక నిర్వహిస్తారు. దీంతోపాటు ట్రెయిల్ వాక్‌లో భాగంగా చెట్లు, అటవీ విస్తీర్ణం, నీటి వనరులను కూడా పరిశీలిస్తారు.

**ఏడు వేల చదరపు కిలోమీటర్లలో అడవులు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో మొత్తం ఆరు అటవీ డివిజన్లు ఉండగా, 7,101.30 చదరపు కిలోమీ టర్ల అడవులు విస్తరించి ఉన్నాయి. ఆదిలాబాద్ డివిజన్‌లో 1898.05 చదరపు కిలోమీటర్లు, నిర్మల్ డివిజన్‌లో 1025.16, జన్నారం డివిజన్‌లో 643.74, మంచిర్యాల డివిజన్‌లో 1115.37, బెల్లంపల్లి డివిజన్‌లో 1524.39, కాగజ్‌నగర్ డివిజన్‌లో 893.29 కిలోమీటర్ల మేర అడవులు విస్తరించి ఉన్నాయి. వీటిలో మంచిర్యాల జిల్లాలో మొత్తంగా లక్షా 76వేల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉండగా, అటవీ అధికారులు వాటిని 195 బీట్లుగా విభజించి సంరక్షిస్తున్నారు. ఇందులో జిల్లాలోని ఒక్క ర్యాలీ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోనే లక్షా 54 ఎకరాల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ర్యాలీ రిజర్వ్ ఫారెస్టు పరిధిలో లక్షెట్టిపేట, దేవాపూర్, బెల్లంపల్లి, తిర్యాణి, తాళ్లపేట, గుండాల రేంజ్‌లు ఉండగా, వాటి పరిధిలోనే పులుల సంచారం అధికంగా ఉంది.

**ప్రతి నాలుగేళ్లకు ఒకసారి గణన...**

దేశవ్యాప్తంగా ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ, వైల్డ్ లైఫ్‌ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో పులుల గణన నిర్వహిస్తున్నారు. చివరి సారిగా దేశవ్యాప్తంగా 2022లో సర్వే నిర్వహించారు. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఈ నాలుగేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. మహారాష్ట్రలోని తడోబా ప్రాంతం నుంచి పులులు తరుచుగా ఇక్కడకు వ స్తుండగా, ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాల్లో సంచరించిన దాఖలాలు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని తడోబా ప్రాంతం నుంచి వస్తున్న పులులు నాలుగేళ్ల కాలంలో పిల్లలను కనడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో పులుల సంఖ్య 14కు చేరినట్లు సమాచారం. వీటిలో 4 ఆడ పులులు కాగా మిగతావి మగ పులులు. ఇవన్నీ ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తుండటంతో గుర్తింపు కోసం ఊర్ల పేర్లు వచ్చేలా ఏ, కే సిరీస్‌తో అటవీ అధికారులు వాటికి నా మకరణం చేశారు. ఏ- సిరీస్‌తో ఏ-1,2 రెండు పులులు ఉండగా, కే-సిరీస్‌తో కే-1-6 నెంబర్లుగల పులులు ఉన్నట్లు అప్పట్లోనే అధికారులు గుర్తించారు. వీటితో పాటు సిర్పూర్, గోండియా సిరీస్‌తో మరో 6 పులులు ఉన్నట్లు అధికారుల గణనలో తేలింది. అయితే ప్రస్తుతం వాటిలో ఎన్ని స్థానికంగా ఉన్నాయి...? ఎన్ని తిరిగి తడోపా ప్రాంతానికి వెళ్లాయో స్పష్టంగా తెలియడం లేదు.

జన్నారం, లక్షెట్టిపేట రేంజ్ పరిధిలో ప్రస్తుతం రెండు పులులు సంచరిస్తున్నట్లు సమాచారం. అందులో లక్షెట్టిపేటలో ఆడపులి ఉండగా, అది గత 20 నెలలుగా ఇక్కడే స్థిరపడ్డట్లు తెలిసింది. ప్రస్తుతం చేపడుతున్న గణన ద్వారా పులుల వాస్తవ సంఖ్య తెలిసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఈ సారి నిర్వహించే గణనలో భాగంగా చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి కు క్కలు వంటి ఇతర జంతువులతోపాటు శాకాహార జంతువులైన జింకలు, తదితర వాటి లెక్కింపు కూడా చే పట్టనున్నారు. దాంతోపాటే వృక్ష సంపద, ఆహార సమృద్ధిని కూడా అంచనా వేయనుండగా, పులులు, ఇతర వణ్య ప్రాణులపై మానవ ప్రభావం ఏ మేరకు ఉందో కూడా స్పష్టం కానుంది.

# ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీకి సంక్రాంతికి కాసుల వర్షం



- ఆర్టీసీ ఆదాయం అదరహో.!
- సంక్రాంతి నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ
- ఆరు రోజుల్లో రూ.9.35 కోట్లు వసూలు

**ఆదిలాబాద్ ప్రతినిధి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీకి సంక్రాంతి పండుగ కలిసొచ్చింది. ఆరు రోజుల్లోనే రీజియన్ పరిధిలో అదిరే ఆదాయం చేకూరింది. పండుగ పూట ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ రెగ్యులర్ బస్సులతో పాటు అదనపు బస్సులు నడపడంతో సాధారణానికి మించిన ఆదాయం సమకూరింది. ఈ నెల 9 నుంచి 14 వరకు సంక్రాంతి సెలవులు ఉండడంతో వివిధ ప్రాంతాల్లో చదువు తున్న విద్యార్థులు, ఉద్యోగులు, జీవనోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు సొంతూళ్లకు చేరుకున్నారు. సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణికులతో సోమవారం ఆర్టీసీ బస్టాండ్‌లన్నీ కిక్కిరిసి కనిపించాయి. ఈ ఆరు రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 16.58 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ప్రతీ బస్సులో సరాసరిగా 87 మంది ప్రయాణికుల తోఆక్యుపెన్సీ కనిపించింది. 346 అదనపు బస్సులు పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు హైదరాబాద్ నుంచి ఆయా డిపోలకు 346 అదనపు బస్సు సర్వీసులు నడిపారు. దీంతో ఉమ్మడి జిల్లాకు అదనంగా రూ.1.27 కోట్ల ఆదాయం చేకూరింది. ఆదిలాబాద్ రూ. 230.00లక్షలు, భైంసా రూ.88.31, నిర్మల్ రూ.244.96, ఉట్నూర్ రూ.55.40, ఆసిఫాబాద్ రూ.97.79, మంచిర్యాల రూ.218.27 మొత్తం 934.73 సమకూరింది. పల్లె వెలుగు బస్సులకు ఎక్స్ ప్రెస్ బోర్డులు పెట్టి నడిపించారు.



# ముని్స 'పోల్'కు కాంగ్రెస్ ఇంచార్జీలు

## ఆదిలాబాద్ పార్లమెంట్‌కు సుదర్శన్ రెడ్డి

## మంత్రి 'జూపల్లి'కి పెద్దపల్లి బాధ్యతలు

**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. అన్ని బల్దియాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పలువురికి బాధ్యతలు అప్పగించింది. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ఇంచార్జీగా నియమించింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, ఖానాపూర్, సిర్పూ ఆసిఫాబాద్, నియోజకవర్గాల పరిధిలో గల మున్సిపాలిటీ ఎన్నికల వ్యవ హారాలన్నీ ఆయన పర్యవేక్షణలోనే జరగనున్నాయి. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీగా ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీల బాధ్యతలను ఆయన పర్యవేక్షించనున్నారు. ఎన్నికలయ్యేంత వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులను సంసిద్ధులను చేయాల్సిందిగా అధిష్టానం వారికి బాధ్యతలు అప్పగించింది. మంత్రి జూపల్లి ఇప్పటికే తూర్పు ప్రాంతంలో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. సుదర్శన్ రెడ్డి త్వరలోనే జిల్లాలో పర్యటించే అవకాశమున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం, గెలుపు దిశగా అనుసరించాల్సిన కార్యాచరణతో ముందుకు సాగనున్నారు.

# పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, టికెట్ ఆశిస్తున్న ఆశావహులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అధిష్టానం సర్వే ఆధారంగా పార్టీ టికెట్ ఇస్తుందన్నారు. నాయకులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా రు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భూషణ్, మాజిద్, సత్యం పాల్గొన్నారు. డార్మెంటరీ గది, అదనపు గదులకు భూమిపూజ పట్టణంలోని ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ. 20 లక్షలతో డార్మెంటరీ గది, రూ.55 లక్షలతో మస్కాపూర్ కేజీబీవీలో అదనపు గదుల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అంతకముందు క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా పరిధిలో 91 స్వయం సహాయక సంఘాలకు 2023-24, 2024-25 సంవత్సరాలకుగాను రూ.13,22.827 వడ్డీ మాఫీ చెక్కులు అందజేశారు. పెంబి మండలం కోరకంటి, సూర్యగూడెం పంచాయతీల పరిధిలో త్రీఫేజ్ విద్యుత్ సమస్య పరిష్కరించాలన్నారు.







## ప్రారంభమైన
# నిర్మల్ ఉత్సవాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేందుకే ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ■ అలరించిన చిన్నారుల నృత్యాలు





**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే వేదికగా నిర్మల్ ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి గుస్సాడి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట ఎంతో గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, వినూత్నంగా ఏర్పాటు చేసిన సమాచారాత్మక స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా జిల్లా సంస్కృతి, చరిత్ర వెలుగులోకి రావడంతో పాటు పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెరిగి, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. "నిర్మల్ ఉత్సవాలు" పేరిట గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్?కు, అధికారులకు అభినందనలు తెలిపారు.

**నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకే నిర్మల్ ఉత్సవాలు**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఘనమైన చరిత్ర కలిగిన నిర్మల్ జిల్లా విశేషాలు, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకునేందుకు ఈ ప్రత్యేకమైన నిర్మల్ ఉత్సవాలను ప్రారంభించామని తెలిపారు. ఈ ఉత్సవాల ద్వారా జిల్లా చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా అన్ని సౌకర్యవంతమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. నేటి నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. గత సంవత్సరం అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు విజయవంతమయ్యాయని, ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో రెట్టించిన కార్యక్రమాలతో విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


























# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ జిల్లాలో విద్యా, వైద్యానికి ప్రాధాన్యం
■ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతి, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రూ.26 కోట్ల నిధులతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపడుతోందన్నారు. జిల్లాలో విద్యా, వైద్య అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, కలెక్టర్ హరిత, డీసీసీ అధ్యక్షురాలు సుగుణ, నియోజక వర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఎంసీ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకారం...**

ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఇరుకుల్ల మంగ ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ ప్రమాణస్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్‌గా రవీందర్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రేఖ శ్యాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నాయకులు బాలేశ్వర్ గౌడ్, చరణ్, నిజాం పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం...**

రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ ఇచ్‌చార్జి మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రెండేళ్ల పాలనలో ఉన్న వనరులు, నిధులతోనే అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని, కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంపై రూ. ఎనిమిది లక్షల కోట్లకుపైగా అప్పుల భారం మోపారని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.6500 కోట్లు వడ్డీలు కడుతున్నట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. ఈ పథకం విజయవంతం అయినట్టు తెలిపారు. ఇళ్లు మంజూరుకాని వారు నిరాశ చెందవద్దని ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడతామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేసినట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి 100 పడకల నూతన భవనాన్ని ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. కేజీబీవీలో నూతన భవనం పూర్తి చేయటం గర్వంగా ఉందన్నారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లో 100 పడుకల ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం హర్షించదగ్గ విషయమన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి రూ.20 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా మహిళలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. వంద పడకల ఆసుపత్రికి స్థలం కేటాయించిన లాహోటిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య పాల్గొన్నారు.

**కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు...**

రాష్ట్రంలో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. వాంకిడి మండలంలోని బెండార గ్రామ సమీపంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలకు, వాంకిడి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ. 2.30 కోట్లతో నిర్మించనున్న బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అనంతరం వాంకిడి కేజీబీవీ పాఠశాలలో రూ. 67.50 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను, ఏహెచ్ఎస్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో రూ. 60 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం(పీహెచ్‌సీ) భవణాన్ని, చిన్నుపాటెల్ గూడ గ్రామంలో రూ. 13.50 లక్షలతో నిర్మించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జైత్‌పూర్ గ్రామంలో రామగిరి భారతబాయి నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని దంపతులకు పట్టువస్త్రాలు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎస్పీ నికితాపంత్, ఏఎస్పీ చిత్తరంజన్, ఎంపీడీవో పాటిల్ జోత్స్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కంటైనర్లలో అక్రమంగా ఆవుల రవాణా

## అడ్డుకున్న హిందూ వాహిని కార్యకర్తలు
## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘటన

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఆవులను తరలిస్తున్న రెండు కంటైనర్లను సోమవారం రాత్రి హిందూ వాహిని కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తలు ఆందోళన చేయడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నిర్మల్ కేంద్రంగా కొన్ని రోజులుగా ఆవులకు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో హిందూవాహిని కార్యకర్తలు నిఘాపెట్టారు. పట్టణంలోని శివారు ప్రాంతంలో రెండు కంటైనర్లు ఆవులు ఎక్కించి తరలిస్తుండగా స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ముందుకు రాగానే హిందూ వాహిని కార్యకర్తలు అడ్డుకున్నారు. రెండు కంటైనర్లలో సుమారు 50 వరకు ఆవులు ఉన్నాయని,తమను చూసి డ్రైవర్లు పారిపోయినట్లు కార్యకర్తలు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న తెలుసుకున్న ఏఎస్పీ సాయికిరణ్‌తో పాటు పట్టణ సీఐలు ఐదుగురు ఎస్ఐలు పోలీసు బలగాలతో వచ్చి ఆందోళన చేస్తున్న కార్యకర్తలకు నచ్చజెప్పి కంటైనర్లను



స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయం పట్టణంలో ఒక్కసారిగా వ్యాప్తి చెందడంతో వందలాది మంది యువకులు రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేశారు. విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకుంటామని ఏఎస్పీ హామీ ఇవ్వడంతో హిందూవాహిని కార్యకర్తలు ఆందోళన విరమించారు. లారీలను పోలీసుల సూచన మేరకు రహస్య ప్రదేశాలకు తరలించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన
# కోటపల్లి సర్పంచులు

**కోటపల్లి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలంలోని సూపక వెంచపల్లి లింగన్నపేట సర్వాయిపేట గ్రామాల నూతన సర్పంచులు గూగులోత్ రాజేష్ నాయక్ కాశెట్టి సతీష్ పదాల రావాలి కొండగొర్ల లావణ్య సోమవారం మంత్రి వివేక్ వెంకటస్వామి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో చెన్నూరు క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలను చేపడుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పుకొని ప్రజలను మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందని అన్నారు. మంత్రి వివేక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఇసుక మాఫియాను అంతం చేసి చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగల్లో అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి వివేక్ వెంకట స్వామి అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరామని సర్పంచ్‌లు తెలిపారు.

# రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఈ ఘునాథం మృతి

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

నీటిపారుదల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి సూపరింటెండ్ ఇంజనీర్‌గా రిటైర్డ్ అయిన బండపాటి రఘునాథం (89) సోమవారం మృతి చెందారు. నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆయన కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌తో పాటు నిర్మల్ ఇరిగేషన్ సర్కిల్‌లో సుదీర్ఘ కాలం పని చేశారు. మంగళవారం ఉదయం అంత్య క్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**బెజ్జూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

పురుగుల మందు తాగి మహిళా ఆత్మహత్య చేసుకున్నట్లు బెజ్జూర్ ఏఎస్ఐ మోహన్ నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, బెజ్జూర్ మండలం మద్ది గూడెం గ్రామానికి చెందిన గేయం హంసుబాయ్ (43) సంవత్సరాలు అనే మహిళ మతిస్థిమితం లేక, ఆదివారం నాటు సారా తాగిన మైకంలో, పురుగుల మందు సేవించి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు గమనించి, కాగజ్‌నగర్ ఆసుపత్రికి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# వసంత పంచమికి గరికపాటికి ఆహ్వానం

**ముథోల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మహాసహస్రావధాని, ప్రవచన కిరీటి, పద్యధారణ, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహా రావును బాసర శ్రీజ్ఞానసరస్వతి దేవ స్థానం ఈవో అంజనాదేవి వసంత పంచమికి రావాలని ఆహ్వానించారు. అర్చకుడు హరీశ్‌తో కలిసి ఇటీవల ఆయను కలిశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం గరికపాటి నరసింహా రావుకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈనెల 23న వచ్చే వసంత పంచమి వేడుకలకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందకు గరికపాటి నరసింహా రావు బాసర పుణ్యక్షేత్రానికి వచ్చేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# నూతన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

- గ్రామాల్లో ఆదర్శవంతమైన పాలన అందించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- నూతన సర్పంచ్‌లకు మొదటి విడత శిక్షణ..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులపై అవగహన

**ముథోల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం బాసర ఐఐఐటీ సమావేశ హాల్లో నూతనంగా ఎన్నికైన భైంసా, లోకేశ్వరం మండలాల సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూ



చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచ్‌లు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచ్‌లు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేలా చూడాలని సూచించారు. సర్పంచ్‌లకు అవసరమైన సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో అధికారులు తెలియజేసే అంశాలను శ్రద్ధగా విని, తమ విధులపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లను వారి విధులు, బాధ్యతలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపీఓ తిరుపతి రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగోబాను దర్శించుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఇంద్రవెల్లి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సోమవారం సాయంత్రం ఇంద్రవెల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేస్లాపూర్ నాగోబా దేవాలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పిఓ యువరాజ్ మర్మట్, ఆలయ పూజారులు, మెస్రం వంశీయులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం

**గిరిజన సంస్కృతికి నాగోబా జాతర ప్రతీక**
**గిరిజనుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం**

పలికారు. అనంతరం ఆయన నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గిరిజనుల ఆచార వ్యవహారాలకు, వారి విశిష్ట సంస్కృతికి నాగోబా జాతర ఒక నిదర్శనమని కొనియాడారు. దేశంలోని నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఈ జాతర, రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించిందని మంత్రి తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేశారని ఆయన వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని,



వారి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం మంత్రిని కలెక్టర్, ఎస్పీ సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెస్రం వంశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని సన్మానించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ఇంటర్ చదువుతున్న ఖానాపూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని నాగలక్ష్మి ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆర్నిస్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తన క్యాంప్ కార్యాలయంలో విద్యార్థిని నాగలక్ష్మిని శాలువతో సత్కరించి అభినందించారు.

## మేడారం ప్రసాదం పోస్టర్ ఆవిష్కరణ

**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో సోమవారం మేడారం ప్రసాదానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ) డి. శ్రీహర్ష, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఎం) ఎస్.రామయ్యలు పోస్టర్ ఆవిష్కరించి మాట్లా డారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ రమేశ్, పర్సనల్ ఆఫీసర్ ఆర్టి జిల్లా, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## బొలెరో ఢీకొని ఒకరి మృతి

**వాంకిడి, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలంలోని ఇప్పల్ నౌగాం గ్రామానికి చెందిన గుర్నులే సంతోష్ (37) బొలెరో వాహనం ఢీకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం మేనమామతో కలిసి పాట్నాపూర్ దేవస్థానానికి వెళ్లి తిరిగి వచ్చారు. బెండార గ్రామంలో మేనమామను దిగబెట్టి.. సంతోష్ రాత్రి నడుచుకుంటూ స్వగ్రామమైన ఇప్పల్ నౌగాం వెళ్తున్న క్రమంలో బుదల్ ఘాట్ పెద్దవాగు వంతెన పై బొలెరో వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## నాయకుల నిరసన

### మధ్యలోనే వెళ్లిపోయిన మంత్రి జూపల్లి

**రామకృష్ణాపూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సమావేశం రసాభాసగా మారింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఎదుటే సొంత పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో డబ్బులు ఇచ్చిన వారికే టికెట్లు ఇస్తున్నారు అంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. మొదటి నుంచి ఉన్న కార్యకర్తలకు కాకుండా మధ్యలో చేరిన వారికి టికెట్లు అమ్ముకుంటున్నారని మరొకరు గొడవకు దిగారు. ఆశావాహుల జాబితాలో కనీసం తమ పేర్లుకూడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమిలేక జూపల్లి.. సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు.



## బీజేపీ కాంగ్రెస్ చీకటి ఒప్పందం

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందంతో పనిచేస్తున్నాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ అధికారంలో రాకుండా కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. నిర్మల్ మున్సిపాలిటీపై



బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, నిర్మల్‌లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ప్రజలు సైతం బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్, పట్టణ అధ్యక్షులు రాము పాటు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే

**నిర్మల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై పార్టీ ఫిరాయింపు చట్టం ద్వారా చర్యలు తీసుకోవాల్సిన స్పీకర్ ప్రసాద్.. ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నిర్మల్‌లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయమై తాను సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినట్టు తెలిపారు. ఫిబ్రవరి 6 లోపు విచారణ చేపట్టాలని, దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపుపై కూడా వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నోటీసులు జారీ చేసినట్టు వివరించారు. స్పీకర్ ప్రభుత్వానికి భయపడి నిర్ణయం తీసుకోపోకపోవడం రాజ్యాంగానికి తూట్లు పొడిచినట్లే అని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.





# వసంత పంచమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- భక్తులకు ఏమాత్రం ఇబ్బందులు కలగకూడదు
- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముధోల్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

బాసరలో ఈనెల 23వ తేదీన నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసరలో వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్‌తో కలిసి అధికారులతో, బాసర లోని ఆలయ కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి ఏర్పాట్ల వివరాలను శాఖల వారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, బాసరకు వచ్చే భక్తులను సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో ముస్తాబు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. క్యూలైన్లలో చిన్న పిల్లలు, పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం, గోదావరి పుష్కరఘాట్‌లలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రధాన ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ మేరకు సరిపడినన్ని బస్సులు నడపాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యాన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన స్త్రీ, పురుష భక్తులకు వేరువేరుగా దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

**భక్తులకు ఏమాత్రం ఇబ్బందులు కలగకూడదు**
**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం రోజున, సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎక్కడ కూడా ఏమాత్రం అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని అంచనా వేస్తూ తగ్గట్లుగా ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాభ్యాస కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా తగినంత మంది పురోహితులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, దేవాలయ ఏఈవో సుదర్శన్ గౌడ్, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉచిత న్యాయ సేవలు

**డీఎల్ఎస్ఏ ఇంచార్జ్ సెక్రటరీ రాజ్యలక్ష్మి**



**ఉట్నూర్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడం లక్ష్యంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పనిచేస్తుందని డీఎల్ఎస్ఏ ఇంచార్జి సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి అన్నారు. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర వద్ద సోమవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం కోసమే న్యాయ సేవా కేంద్రాన్ని ప్రారంభించామని ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్యానల్ అడ్వకేట్స్ ప్రజలకు పలు చట్టాలపై ప్రజలకు అవగాహనకల్పించి సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వొకేట్స్ జమీర్ ఖాన్ నాగేశ్వర్ న్యాయవాదులు పెందూర్ ప్రభాకర్ చింతలగిరి కుడెల్లి అశోక్ లక్ష్మినారాయణ గంగన్న కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి జంతు గణన

**ఆదిలాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో సంచరిస్తున్న అటవీ ప్రాణుల గణనను నేటి నుంచి 25వ తేదీ వరకు 6 రోజుల పాటు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి విశ్వనాథ చిన బూసరెడ్డి వెల్లడించారు. సోమవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జిల్లాలో విస్తరించి ఉన్న 1,82,613 హెక్టార్ల అటవీ ప్రాంతంలోని 171 బీట్లలో వన్యప్రాణుల లెక్కింపు కొనసాగుతుందన్నారు. మొదటి 3 రోజులు ట్రాన్సెక్ట్ విధానంలో శాకాహార జంతువుల గణన,తర్వాత 3 రోజులు ట్రయల్ విధానంలో మాంసాహార జంతువుల గణన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక విధానంలో చేసిన గణన ఆధారంగా ఏ జంతువులకు సంరక్షణ ఏర్పాట్లు చేయాలనే వివిధ అంశాలను అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం వాలంటీర్ల సాయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉట్నూర్ ఎఫ్ డీఓ అరవింద్,ఎఫ్ ఆర్ఓలు గులాబ్ సింగ్,సంతోష్,ముఖర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# మంచిర్యాల జిల్లాలో ఎస్సైల బదిలీలు

**మంచిర్యాల, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలోని పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిశోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మందమర్రి ఎస్సై రాజశేఖర్‌ను కోటపల్లి ఎస్ హెచ్‌ఓగా, కోటపల్లి ఎస్సై రాజేందర్‌ను రామగుండం వీఆర్‌గా, జైపూర్ ఎస్సై శ్రీధర్‌ను రామకృష్ణాపూర్ ఎస్‌హెచ్‌ఓగా, రామకృష్ణాపూర్ ఎస్‌హెచ్‌ఓ భూమేష్‌ను భూపాలపల్లి వీఆర్‌గా, భూపాలపల్లి ఎస్సై నరేష్‌ను మందమర్రి ఎస్‌హెచ్‌ఓగా, రామగుండం సీసీఆర్బీ రాజశేఖర్‌ను జైపూర్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు.

## కొమురం భీం జిల్లా నూతన

# కలెక్టర్‌గా హరిత బాధ్యత స్వీకరణ

**ఆసిఫాబాద్, జనవరి 19 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నూతన జిల్లా కలెక్టర్‌గా కె.హరిత అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, డేవిడ్, జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, కలెక్టర్ జిల్లా పరి పాలనపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

